


మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

26.8.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 120 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



## మూసీ-2 ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు

స్పీడుగా భూసేకరణ చేయండి

న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడండి

ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానంతో ముందుకెళ్లండి

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

2

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు రెండో విడత (ఫేజ్-2) పనులకు సంబంధించి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని ఉన్నతాధికారులను 'సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. మూసీ ప్రాజెక్టు - 2 ప్రక్రియ లో భాగంగా చేపట్టాల్సిన భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంసీఆర్హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్లో మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంగళవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

# కొండా సురేఖ, చిన్నారెడ్డి ఔట్?

## ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం





నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు

పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి

కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ

పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి

కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు

మీడియా సమావేశంలో క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి

**జనతా న్యూస్, హైదరాబాద్,ఆగస్ట్25 :** కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు

మిగతా 2 లో



# బిహార్ రాజధాని రణరంగం

కదం తొక్కిన విద్యార్థులు, నిరుద్యోగ యువత

టీచర్ నియామక పరీక్షల ప్రక్రియపై నిరసన

'సీఎం నివాసం ముట్టడి'కి యత్నం

జలఫిరంగుల ప్రయోగం, లాఠీచార్జి

పోలీసులపైకి రాళ్లు రువ్విన నిరసనకారులు

04

విద్యార్థులు, నిరుద్యోగుల నిరసనతో బిహార్ రాజధాని పట్నా దద్దరిల్లింది. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్కు వ్యతిరేకంగా యువత కదం తొక్కింది. వచ్చే నెలలో నిర్వహించనున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష ప్రక్రియపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమించారు. ప్రిలిమ్స్, మెయిన్స్ పద్ధతిలో కాకుండా ఒకే దఫాలో పరీక్ష నిర్వహించా లని, నెగెటివ్ మార్కుల్ని తీసివేయాలని, ఉద్యోగాలన్నీ స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## జనగణనలో కులగణన విధానం సరిగా లేదు

తెలంగాణ మోడల్‌లో కులగణన

ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు

ప్రధానికీ రాహుల్, ఖర్గేల లేఖ

03

# నిషేధిత జాబితాపై సర్కార్‌ను నిలదీస్తం



03

22ఏ బాధితుల తరపున అసెంబ్లీలో కొట్లాడుతం

సమస్యలు పరిష్కారమయ్యే దాకా పోరాడుతం

అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

ఏ1 రేవంత్‌రెడ్డి, ఏ2 పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రెవెన్యూ శాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి

బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు డిమాండ్

నిషేధిత జాబితాపై కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తామని, బాధితుల సమస్యలు పరిష్కారమయ్యే దాకా కొట్లాడుతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రజల ఆస్తులను జాబితా నుంచి తొలగించేలా సెప్టెంబర్ 7న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే, సభను స్తంభింపచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షాపూర్‌నగర్‌లో 22ఏ నిషేధిత జాబితా బాధిత కుటుంబాలతో హరీశ్‌రావు సమావేశమై.. వారి సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే కంచె చేను మేసినట్టు భూములను లాక్కొని ఆగం చేస్తున్నదని మండిపడ్డారు. 22ఏ కుట్రలో ఏ1 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏ2 మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అని.. 50-50 కమీషన్ల కోసమే ఈ దోపిడీ అంతా జరుగుతున్నదని ఆరోపించారు.



## సీఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి

మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

03

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు



03

ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు

ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు

స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్రరావు ఆరోగ్యం

20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

నిర్మాణానికి వడివడిగా అడుగులు

15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి

ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీడ్రా

మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం

సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ

రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి



02

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

**నిర్మాణానికి వడివడిగా అడుగులు**

**15 నియోజకవర్గాల్లో టెండర్ పక్రియ పూర్తి**

**ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీడ్రా**

**మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం**

**సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఆగస్ట్25:** హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారుల తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్దిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ల పక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్‌ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్/బి క్వార్టర్స్,పోచారం ( ఎల్‌ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు. క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం లో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత ఎ÷–లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20?25 గజాల భూమిని లబ్దిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్దిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు. ఇంత విలువైన ఆస్తిని పేద కుటుంబానికి అందించడంతో పాటు, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తోందని లబ్దిదారుడి వాటా కేవలం రూ.6 లక్షలు మాత్రమే, అది కూడా నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించామన్నారు. ఖవితాంతం అదదె ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నుంచి ఒక పేద కుటుంబాన్ని బయటకు తీసుకువచ్చి, నగరంలోనే సొంతింటి యజమానిగా నిలబెట్టడమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యమన్నారు.

## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి

**స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్25 :** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషిం చాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షిం చాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు

## నగరంలో నకిలీ వైద్యుల దందా

**హైదరాబాద్,ఆగస్టు 25 :** హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వీరు నగరంలో ఎక్కడెక్కడ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు? ఏయేవిశ్వవిద్యాలయాల నుంచి నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచారు? రోగులకు ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు ప్రస్తుతం లోతుగా విచారణ జరుపుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.నకిలీ ధ్రువపత్రాలతో వీరంతా వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఇలా 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని మందులను స్వాధీనం చేసుకున్నారు.

# కొండా సురేఖ, చిన్నారెడ్డి ఔట్?

మొదటి పేజీ తరువాయి

అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్ఠానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే





పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు

నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# మూసీ-2 ప్రాజెక్టుకు త్వరలో టెండర్లు

**స్పీడుగా భూసేకరణ చేయండి**

**న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడండి**

**ఎన్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానంతో ముందుకెళ్లండి**

**మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**హైదరాబాద్ :** మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు రెండో విడత (ఫేజ్–2) పనులకు సంబంధించి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని ఉన్నతాధికారులను 'సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. మూసీ ప్రాజెక్టు – 2 ప్రక్రియ లో భాగంగా చేపట్టాల్సిన భూసేకరణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎంసీఆర్హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్లో మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారు లతో మంగళవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని, భూసేకరణ పనులను మరింత వేగవంతం చేయాల న్నారు. అసైన్డ్ భూముల సేకరణలో మరింత జాగ్రత్తలు అవసరమని... ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. నది ఎఫ్ఎఎల్, బఫర్ జోన్ గుర్తింపులో నిర్లక్ష్యం వద్దన్నారు. భూసేకరణ విషయంలో బాధితులు, భూములు ఇచ్చే వారికి సరైన పరిహారం, లబ్ది చేకూరేలా ల్యాండ్ పూలింగ్ విధానంపై స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని సూచించారు. ఎఫిటీఎల్, జఫరజోన్, అసైన్స్ భూముల సేకరణ పైన స్పష్టమైన విధానాన్ని రూపొందించుకోవాలని సూచించారు. భూసేకరణలో న్యాయపరమైన చిక్కులు వాకుండా చూసుకోవాలని ఆదేశించారు. మంచిరేవుల ఓంకారేశ్వరఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాలూడ బర్డ్ పార్కు మరింత ప్రదిరం కల్పించాలన్నారు. ప్రాజెక్టు లకు అతి తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలపై హైదరాబాద్, సైబరా బాద్ మున్సిపల్ కమిషనర్లు దృష్టి పెట్టాల న్నారు. ప్రాజెక్టులో నిర్మాణాలు కోల్పోతున్నవారికి అందించే టీడీఆర్ బాండ్లపైనా ప్రతీ వారం సమీక్షించాలని సీఎం ఆదేశించారు. మంచిరేవుల ఓంకారేశ్వ రస్వామి ఆలయ నిర్మా ణానికి అవసరమైన టెండర్లను తక్షణమే పి లవాలని సూచించారు. కొత్వాలూడ పక్షులు పార్కుకు మరింత ప్రాచుర్యం కల్పించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**పనుల్లో జాప్యం జరగొద్దు...**

మూసీ పునజ్జీవన పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సీఎం రేవంత్రెడ్డి తేల్చి చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ఫుల్ ట్యాంక్ లెవెల్, బఫర్ జోన్లోని భూ ములపై నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తూ త్వరగా అధికా రికంగా స్పష్టత ఇవ్వాలని అధికారు లను ఆదేశించారు. టీడీఆర్ బాండ్ల జారీ, వినియో గంపై అధికా రులు ప్రతీ వారం క్రమం తప్పకుండా సమీక్షనిర్వహించాలని స్పష్టం చేశారు.

**మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై స్పెషల్ ఫోకస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రాజెక్టుపై సీఎం రేవంత్రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. హైదరా బాద్ మహానగర ముఖచిత్రాన్ని మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రాజెక్టు అమలుకు వేగంగా చర్యలు చేపడుతోంది. భవిష్యత్తు సవాళ్లు, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచు కుని ఏకంగా లక్షన్నర క్యూసెక్కుల గరిష్ఠ వరద ప్రవా హాన్ని సైతం తట్టుకునేలా మూసీ నది డిజైన్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా తొలి విడతలో ఫేజ్–ఏ1 లో, హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు పేట్–ఏ2లో ఉస్మాన్సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11,8కిలోమీటర్లు పరిధిలో భూసేకర ణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జి ల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫి కేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరి చేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధా రంగా పరిహారం అందించేంచాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. అయా యజమానులు తమ హక్కుల పత్రాలు (పట్టాలు, ఆధా ర్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు) నిర్దేశిత సమయంలో సమర్పించా లని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యం లో భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి ప్రాజెక్టు పేజ్–2 కు టెండర్లు పిలవాలని మంగళ వారంనాటి సమీక్షలో సీఎం రేవంత్రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. మొత్తంగా గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధి పరిధిలోని 14 మండలాలు, 16 గ్రామాల్లో మూసీ పున రుజ్జీవన ప్రాజెక్టు అమలు కానుంది. ఈ సమీక్షాసమావేశంలో సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్, మల్కా జ్గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మనుచౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈవీ నరసింహ రెడ్డి, జేఎండి గౌతమి, పురపాలక, ఎంఆర్ డీసీఎల్ అధికారులు, సీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

**నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి**

**ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి**

**అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క**

**హైదరాబాద్,ఆగస్టు 25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టా÷–గ్గ÷ట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్ద్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓ÷ూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

SCHOOL OF

# EDU APPROACH


EDU APPROACH PROFESSIONALS PVT. LTD.

5 YEARS OF TRANSFORMING ASPIRATIONS INTO ACHIEVEMENTS

## *From Rural Roots to*
# REMARKABLE RESULTS!

**WE TEACH. WE TRAIN. WE TRANSFORM.**

For talented and hardworking students from rural areas who are not studying in corporate schools, we provide the right guidance, training and support to help them achieve top results in competitive exams and beyond.





**YAMSANI SHIVA KUMAR**

Chairman & Chief Mentor – Physics

24+ Years of Excellence in Teaching & Mentoring

OPPORTUNITY
+ GUIDANCE
+ CONSISTENT TRAINING

EXTRAORDINARY FUTURES

### WHO CAN JOIN?

- Students from rural areas
- Not studying in corporate schools
- Passionate about learning
- Willing to work hard and improve

### WHAT WE DO?

- Identify potential
- Strengthen fundamentals
- Provide expert training
- Build confidence & discipline
- Guide towards top achievements

### WE TRAIN YOU FOR

- JEE (Mains & Advanced)
- NEET
- IIT FOUNDATION (Classes 6 – 10)

& Other Competitive Exams

### OUR APPROACH

- **FOUNDATION BUILDING** – Strong basics in concepts & problem solving
- **CONCEPT CLARITY** – Easy explanations with real-life examples
- **REGULAR PRACTICE & TESTS** – Topic tests, Weekly tests & Full length mock tests
- **PERSONALIZED MENTORING** – Individual attention & doubt clarification
- **MOTIVATION & DISCIPLINE** – Building a winning mindset & study habits
- **RESULT ORIENTED TRAINING** – Focused strategy to achieve top rank

### WHY CHOOSE US?

- Expert Faculty with 24+ Years of Excellence
- Rural Student Friendly Approach
- Affordable & Value for Money Coaching
- Proven Track Record of Student Success
- Support Beyond Classroom

WE BELIEVE IN YOUR POTENTIAL. WE BUILD YOUR FUTURE.

**IF YOU HAVE THE DREAM, WE HAVE THE DIRECTION!**

Take the first step today. Your journey to success starts here!

## *LIMITED SEATS! ENROLL TODAY!*

Don't let your background limit your future. We are here to change it.

**CALL / WHATSAPP NOW**

# 94904 55545

WhatsApp for Enquiries

eduapproach@gmail.com

www.schoolofeduapproach.com

SCAN TO ENQUIRE

GUIDING MINDS | BUILDING FUTURES | CREATING POSSIBILITIES



# సిఎంతో గోపీచంద్ తనయ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్25 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ గోపీచంద్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ. ఇటీవల బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ మహిళల డబుల్స్‌లో కాంస్య పతకం సాధించిన గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ. ఇద్దరు ప్లేయర్లను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, మాజీ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.వి. లక్ష్మి తదితరులు.

### సిఎం రేవంత్ మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

మిలాద్ ఉన్ నబీ' పండుగ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకునే ఈ పవిత్ర దినం ముస్లింలకు ఎంతో విశిష్టమైనదని పేర్కొన్నారు. ప్రవక్త మహ్మద్ బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం, ధర్మబద్ధమైన జీవన విధానం సమాజానికి ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని ముఖ్యమంత్రి అన్నారు. ఆయన సందేశాలు ప్రపంచ శాంతి, సామరస్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా పాలనలో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని సీఎం స్పష్టం చేశారు. ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల అభ్యున్నతికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. మిలాద్ ఉన్ నబీ ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# సీఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,ఆగస్ట్25 :** అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్య్రం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# ఇద్దరు చిన్నారుల అదృశ్యం కలకలం

### ఘట్కేసర్‌లో నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్,ఆగస్ట్25 :** నగరంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారుల అదృశ్యం తీవ్ర కలకలం రేపింది. అయితే గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించడంతో కథ సుఖాంతమైంది. గచ్చిబౌలిలోని రాఘవ ప్రాజెక్ట్ లేబర్ క్యాంప్ నుంచి ప్రమీలా ముర్ము (4), సంగీత (3) అనే ఇద్దరు చిన్నారులు కనిపించకుండా పోయారు. సహోద్యోగి చాకు సోరెన్.. చిన్నారులను దుకాణానికి తీసుకెళ్తానని చెప్పి తీసుకెళ్లాడు. అయితే ఎంతసేపటికీ వారు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ పిల్లల ఆచూకీ లభించలేదు. అర్ధరాత్రి అయినా చిన్నారులతో పాటు చాకు సోరెన్ కూడా తిరిగి రాకపోవడంతో సోమవారంరాత్రి ఒంటి గంట ప్రాంతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని ఘట్కేసర్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆపై చిన్నారులను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. గంటల వ్యవధిలోనే పిల్లల ఆచూకీ లభించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ.. పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీశైలం బోర్డు పలు కీలక నిర్ణయాలు

### శని,ఆదివారాల్లో సర్వదర్శనం నిలిపివేత

**శ్రీశైలం,ఆగస్ట్25 :** మంగళవారం జరిగిన శ్రీశైలం దేవస్థానంలో 10వ ట్రస్ట్ బోర్డు సమావేశంలో పూలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు 18 అంశాలను చర్చలో పెట్టింది. 15 అంశాలకు ఆమోదం తెలపగా.. 3 అంశాలు వాయిదా పడ్డాయి. సమావేశం అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ.. 'భక్తుల సౌకర్యార్థం శని, ఆది, సోమవారాలలో స్పర్శదర్శనాన్ని నిలుపుదల చేశాం. భక్తుల సౌకర్యార్థం 12 వేల మంది వేచి ఉండేలా 3 అంతస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం. శ్రీశైల దక్షిణ ద్వారమైన జ్యోతిస్సిద్ధవట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఈ నెల 29 నుంచి 31 వరకు సిద్ధవటంలో నూతన ధ్వజప్రతిష్ఠా కార్యక్రమం చేస్తాం. 2026 -27 ఏడాదికి సంబంధించి దేవస్థాన జమా ఖర్చులు పరిశీలన జరుగుతుంది. 19 లక్షల రూపాయలతో శివసేవకుల వసతిలో పరుపులు, దిండ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. 9.20 లక్షల రూపాయలతో గణేశసదన్, రింగ్‌రోడ్డు సెంట్రల్ పార్కింగ్‌లో సిమెంట్ కాంక్రీట్ ఎ÷-లోరింగు వేయాలని నిర్ణయించాం. 32 లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్, డ్రైనేజీ మరమ్మతులు, ఎ÷-లోరింగ్ పనులు చేయాలని తీర్మానించాం. భక్తులు సమర్పించే వస్త్రాల స్వీకరణకు ఆలయంలో వస్త్రాల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం' అని తెలిపారు.

# నిషేధిత జాబితాపై సర్కార్‌ను నిలదీస్తం

**22ఏ బాధితుల తరపున అసెంబ్లీలో కొట్లాడుతం**

**సమస్యలు పరిష్కారమయ్యే దాకా పోరాడుతం**

**అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**

**ఏ1 రేవంత్‌రెడ్డి, ఏ2 పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**రెవెన్యూ శాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలి**

**బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు డిమాండ్**



**హైదరాబాద్,ఆగస్ట్25 :** నిషేధిత జాబితాపై కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తామని, బాధితుల సమస్యలు పరిష్కారమయ్యే దాకా కొట్లాడుతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు స్పష్టంచేశారు. ప్రజల ఆస్తులను జాబితా నుంచి తొలగించేలా సెప్టెంబర్ 7న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే, సభను స్తంభింపచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షాపూర్‌నగర్‌లో 22ఏ నిషేధిత జాబితా బాధిత కుటుంబాలతో హరీశ్‌రావు సమావేశమై.. వారి సమస్యలు విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే కంచె చేను మేసినట్టు భూములను లాక్కొని ఆగం చేస్తున్నదని మండిపడ్డారు. 22ఏ కుట్రలో ఏ1 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏ2 మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అని.. 50-50 కమీషన్ల కోసమే ఈ దోపిడీ అంతా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ సమస్య హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను కూడా 22ఏలో పెట్టారని విరుచుకుపడ్డారు. ఈ వ్యవహారం వెనుక వంద శాతం రేవంత్‌రెడ్డి పాత్ర ఉన్నదని, అందుకే ఆయన సైలెంట్‌గా ఉన్నారని విమర్శించారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిని శ్రీనివాస్‌రెడ్డిని తక్షణమే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

### నిషేధిత జాబితాపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

నిషేధిత జాబితాపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తద్వారా ఈ భూములను జాబితాలో ఎవరు చేర్చారో తేలిపోతుందని పేర్కొన్నారు. జాబితాను సీక్రెట్‌గా ఉంచడమే గాక, వెబ్‌సైట్‌లో లిస్ట్‌ను బ్లాక్ చేశారని, ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం తమ్ముడికేమో కోట్ల విలువైన భూములు, ప్రజల ఆస్తులేమో నిషేధిత జాబితాలో పెడుతారా అంటూ హరీశ్‌రావు నిప్పులుచెరిగారు. 98శాతం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్ధాలు చెప్తున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు గోడు చెప్పుకొనేందుకు ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. తనకు రియల్ ఎస్టేట్ బాగా తెలుసని రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకొంటాడని, మరి వ్యాపారం తెలిస్తే ప్రజల కష్టాలు తీర్చాలి కానీ వాళ్ల రక్తం పీల్చి పిప్పిచేస్తారా అని నిలదీశారు. యాదాద్రి జిల్లాలో 40వేల ఎకరాలు నిషేధిత జాబితాలో ఉన్నాయని నాలుగు నెలల క్రితమే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యమంత్రికి చెప్పినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. 58 ఏండ్ల క్రితం ఏర్పడిన పద్మారావునగర్, నిజాంపేట్ లాంటి కాలనీలను నిషేధిత జాబితాలో చేర్చడాన్ని సర్కార్ తగ్లక్ చర్యగా అభివర్ణించారు. అమీన్‌పూర్ నుంచి వచ్చిన ఒక బాధితుడు స్వయంగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లను కలిసినా సమస్య తీరకపోవడంతో బయట బ్రోకర్లతో పని అవుతుందని పరోక్షంగా అధికారులే చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం భీమవరం, యాదాద్రి జిల్లా రాజాపేట మండలం చల్లూర్‌లో ఏకంగా సగం ఊరినే నిషేధిత జాబితాలో పెట్టారని, అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్, చివరికి ముఖ్యమంత్రి ఇల్లు కూడా బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వానంగా ఉన్నదో అర్థమవుతున్నదని ధ్వజమెత్తారు. మల్కాజిగిరిలో 22 ఏ భూములపై మాట్లాడినప్పుడు అక్కడికొచ్చిన వారి పేర్లు రాసుకొని వారి భూములను జాబితా నుంచి తొలగించినట్టు హరీశ్‌రావు తెలిపారు. బీఆర్ఎస్ పోరాటం వల్లే ప్రభుత్వంలో ఈ మాత్రం కదలిక వచ్చిందని చెప్పారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

**ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి**

**సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు**

**బిజెపి సభలో ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు**

**స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం**



**హైదరాబాద్,ఆగస్టు 25 :** 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48

గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

## ఫీజులే చెల్లించరు.. విదేశీ విద్య ఎలా వస్తుంది

### లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా

### ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్టు 25 :** ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి- బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# హైదరాబాద్ నగర శివార్లలో అక్రమ పాన్ మాసాల తయారీ

### గుట్టు రట్టు చేసిన జిఎస్టీ అధికారులు

### పాన్ మసాలాలతో 160 కోట్ల జిఎస్టీ ఎగవేత

### కీలక నిదితుడిని అరెస్ట్ చేసిన అధికారులు

**హైదరాబాద్,ఆగస్ట్25 :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అక్రమ పాన్‌మసాలా, పొగాకు తయారీ కేంద్రం గుట్టును సెంట్రల్ జీఎస్టీ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలో ఓ షెడ్‌లో రహస్యంగా వీటిని అక్రమంగా తయారీ చేస్తున్నట్లు వారికి సమాచారం అందింది. ఈ సందర్భంగా కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడిని హైదరాబాద్ ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని కోర్టు విధించింది. ఆగస్టు 20వ తేదీన ఈ కేంద్రంపై సీజీఎస్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు 5,500 కిలోల ప్యాక్ చేసిన పాన్ మసాలా, పొగాకు నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 76 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. ఈ దాడుల్లో 2,015 కిలోల పాన్ మసాలా మిశ్రమంతోపాటు 810 కిలోల పొగాకు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 40 ఎఫ్ఎఫ్ఎస్ ప్యాకింగ్ యంత్రాలను సీజ్ చేశారు. కేంద్రంలో 56 మంది కార్మికుల పని చేస్తున్నట్లు గుర్తించారు. పలు బ్రాండ్లతో పాటు పేరు లేని పాన్ మసాలా, జర్దాను తయారీ చేస్తున్నట్లు సీజీఎస్టీ అధికారులు కనుగొన్నారు. ఈ అక్రమ ఉత్పత్తుల రవాణాకు వినియోగిస్తున్న రెండు వాహనాలు సీజ్ చేశారు. భారీగా ప్యాకింగ్ మెటీరియల్‌తోపాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జీఎస్టీ, హెచ్ఎస్ఎన్ఎస్ సెస్, కేంద్ర ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా ఈ ఉత్పత్తుల విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు పన్ను, సెస్ ఎగవేత విలువ సుమారు రూ.160 కోట్లుగా గుర్తించామని వివరించారు. యంత్రాల సంఖ్య, సామర్థ్యం, నిల్వలు, సిబ్బంది వివరాల ఆధారంగా పన్ను ఎగవేత అంచనా వేసినట్లు సీజీఎస్టీ అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండానే ఈ పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులను నిందితులు తయారీ చేస్తున్నారని సీజీఎస్టీ అధికారులు చెప్పారు.

# బిహార్ రాజధాని రణరంగం

**కదం తొక్కిన విద్యార్థులు, నిరుద్యోగ యువత**

**టీచర్ నియామక పరీక్షల ప్రక్రియపై నిరసన**

**'సీఎం నివాసం ముట్టడి'కి యత్నం**

**జలఫిరంగుల ప్రయోగం, లాఠీచార్జి**

**పోలీసులపైకి రాళ్లు రువ్విన నిరసనకారులు**



**పట్నా :** విద్యార్థులు, నిరుద్యోగుల నిరసనతో బిహార్ రాజధాని పట్నా దద్దరిల్లింది. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్కు వ్యతిరేకంగా యువత కదం తొక్కింది. వచ్చే నెలలో నిర్వహించనున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష ప్రక్రియపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమించారు. ప్రిలిమ్స్, మెయిన్స్ పద్ధతిలో కాకుండా ఒకే దఫాలో పరీక్ష నిర్వహించా లని, నెగెటివ్ మార్కుల్ని తీసివేయాలని, ఉద్యోగాలన్నీ స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమిషన్ నిర్వ హించిన కంబైన్డ్ కాంపిటీటివ్ పరీక్షల్లో జరిగిన అవక తవకల దృష్ట్యా ఆ పరీక్షలను రద్దు చేయాలని పేర్కొ న్నారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ. అక్రమాలపై కొన్ని వారాలుగా నిరసన తెలుపుతున్నప్పటికీ.. ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో సీఎం. నివాసం ముట్టడికి పిలుపునిచ్చారు. మంగళవారంఉదయం పట్నాలోని గాంధీ మైదాన్ నుంచి ర్యాలీ ప్రారంభమైంది. వారిని అడ్డుకోవటానికి పోలీసులు.. సీఎం నివాసం వరకూ 5 కి.మీ.ల మేర కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అయినప్పటికీ, యువత ముందుకు కదలటంతో వాటర్ కెనాన్లను ప్రయోగిం చారు. కానీ, గత నెలలో జరిగిన కాక్రోచ్ జనతా పార్టీ నిరసనల్లోలాగే ఈసారి కూడా ఆందోళనకారులు వాటర్ కెనాన్లకు బెదరకుండా ఆ నీళ్లలో తడుస్తూ రెయిన్ డ్యాన్సులు చేశారు. వారు అలాగే ముందుకు సాగటంతో డాక్బంగ్లాచౌక్ వద్ద పోలీసులు లాఠీచార్జి జరిపారు. దీంతో నిరసనకారులు పోలీసుల మీద రాళ్లు విసి రారు. ఈ ఘర్షణలో ఆందోళనకారులతోపాటు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. కొన్ని గంటలపాటు పట్నా రణరం గంగా మారింది. పలువురు ఆందోళనకారుల్ని పోలీసులు అదు పులోకి తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలించారు.

## వివాదాస్పదమైన చైర్మన్ వ్యాఖ్యలు

విద్యార్థుల నిరసనకు ముందురోజైన సోమవారం బీపీఎస్ సీ చైర్మన్ రాకేశ కుమార్సింగ్. 'రోడ్డు మీద ఏనుగు పోతుంటే వెయ్యి కుక్కలు మొరుగుతాయి' అంటూ చేసిన వ్యాఖ్య కూడా తీవ్ర వివాదానికి కారణమైంది. కొందరు విద్యార్థులు, ఉద్యోగార్థులు గత కొన్ని వారాలుగా పాట్నాలో చేస్తున్న ధర్నాను ఉద్దే శించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై యువత భగ్గు మంది. తమను వీధికుక్కలతో పోల్చటం ఏమిటని పలువురు యువతీ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ కూడా ఈ వ్యాఖ్య లను ఖండించారు. దీనిపై రాకేశ్కుమార్సింగ్ విచారం వ్యక్తం 'చేసినప్పటికీ.. నిరసన ఆగలేదు. 32,388 ఉపాధ్యాయ పోస్టుల నియామకం కోసం ఈ నెల 18వ తేదీన బీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే, గతంలో లేని ప్రిలిమ్స్, మెయిన్స్ తరహా పరీక్ష విధానం, నెగెటివ్ మార్కులపై విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

**గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం**

**కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?**



**న్యూఢిల్లీ :** కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్పుర్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉ న్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసు కున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్దాస్ ఆఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజపా, మిత్రపక్షమైన ఎన్సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్తో తన కుటుంబం లబ్ది పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్లైన్లో డీప్ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మహారాష్ట్రలోని నాగ్పూర్లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

# పదిరోజులుగా భారీగా పెరిగిన బంగారం

**తాజాగా తులనికి**
**రూ 220 మాత్రమే తగ్గుదల**

**అంతర్జాతీయ ఒడిదుడుకుల**
**పేరుతో కొనసాగుతున్న ధరలు**



**ముంబై :** పసిడి ప్రియులకు మంగళవారం స్వల్ప ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా వరుసగా పెరుగుతున్న బంగారం ధరలకు నేడు బ్రేక్ పడింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 220 తగ్గి రూ. 1,63,750కు చేరగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 200 తగ్గి రూ. 1,50,100 వద్ద ఉంది. అయితే ఈ తగ్గుదల చూసి బంగారం ధరలు దిగివస్తున్నాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆగస్టు 16 నుంచి 25 వరకు కేవలం పది రోజుల్లోనే 24కె బంగారం 10 గ్రాములకు రూ. 8,620, 22కె బంగారం రూ. 7,900 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ ఇదే తరహా పరిణామం కనిపించింది. మూడు నెలలకు పైగా గరిష్ఠ స్థాయిని తాకిన తర్వాత స్పాట్ గోల్డ్ మంగళవారం కొద్దిగా వెనక్కి వచ్చింది. ఆగస్టు 25న దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం 24ఐ బంగారం గ్రాము ధర రూ. 16,375. అంటే 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 1,63,750. 22ఐ బంగారం గ్రాము రూ. 15,010, 10 గ్రాములకు రూ. 1,50,100గా ఉంది. గత పదిరోజుల గణాంకాలను చూస్తే ఆగస్టు 20న ఒక్కరోజే 24 కె బంగారం గ్రాముకు రూ. 430, 22కె బంగారం గ్రాముకు రూ. 395 చొప్పున పెరిగింది. ఆగస్టు 21, 22, 24 తేదీల్లోనూ పెరుగుదల కొనసాగింది. అందుకే ఆగస్టు 25న కనిపించిన రూ. 22, రూ. 20 తగ్గుదల పెద్ద ట్రెండ్ను మార్చినట్లు చెప్పలేం. ఇతర మార్కెట్ డేటా కూడా బంగారం బలమైన అప్ట్రెండ్లో ఉన్న విషయాన్ని సూచిస్తోంది. ఆగస్టు 3న 24కె బంగారం 10 గ్రాములకు రూ. 1,41,155 వద్ద కనిష్ఠంగా ఉండగా, ఆగస్టు 25 నాటికి రూ. 1,63,437 స్థాయికి చేరింది. అంటే ఆగస్టులో ఇప్పటివరకు దాదాపు 15.8 శాతం పెరుగుదల నమోదైంది. 22ఐలోనూ దాదాపు ఇదే స్థాయి పెరుగుదల కనిపించింది. అయితే వేర్వేరు వెబ్సైట్లు, బులియన్ మార్కెట్లు, నగల దుకాణాలు అప్డేట్ చేసే సమయం, పన్నులు, స్థానిక ప్రీమియం వంటి కారణాలతో ఒకే రోజున చూపించే ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం హైదరాబాద్, ముంబై, కోల్కతా, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో 24కె బంగారం గ్రాము ధర సుమారు రూ. 16,375గా ఉంది. చెన్నైలో రూ. 16,398, ఢిల్లీలో రూ. 16,390, వడోదర,అహ్మదాబాద్లో రూ. 16,380గా ఉంది. 22ఐలోనూ నగరాల మధ్య స్వల్ప తేడాలే కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరల మార్పులకు అంతర్జాతీయ ధరల పెరుగుదలతో పాటు డాలర్ కదలికలు, అమెరికా బాండ్ ఈల్డ్స్, సురక్షిత పెట్టుబడుల వైపు డిమాండ్ వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 24న అమెరికా దీర్ఘకాలిక రుణాల బైబ్యాక్ ప్రణాళిక, బాండ్ ఈల్డ్స్?డాలర్లో తగ్గుదల వంటి పరిణామాలు బంగారం ధరకు మద్దతుగా నిలిచాయి. అంతర్జాతీయంగా బంగారం మంగళవారం మూడు నెలల గరిష్ఠాన్ని తాకిన తర్వాత స్వల్పంగా వెనక్కి వచ్చింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు శ్రీ4,640.39 వద్ద ఉంది. అమెరికా ద్రవ్యోల్బణ డేటా, ఫెడ్ చైర్ కెవిన్ వార్ష్ జాక్సన్ హోల్ ప్రసంగం తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ధరల్లో వేగవంతమైన హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు చాలామంది మొబైల్ యాప్స్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారు. డిజిటల్ గోల్డ్ ధర సాధారణంగా అంతర్జాతీయ స్పాట్ ధర, దేశీయ బులియన్ ధర, రూపాయి మారకం విలువ, ప్లాట్ఫామ్ ప్రైసింగ్ వంటి అంశాల ఆధారంగా మారుతుంది. అందువల్ల ఒక యాప్లో కనిపించే కొనుగోలు ధర, విక్రయ ధర నగల షాపు రేటుతో అచ్చం ఒకేలా ఉండకపోవచ్చు. అంతేకాకుండా డిజిటల్ గోల్డ్లో మేకింగ్ ఛార్జీలు ఉండకపోయినా, కొనుగోలు,విక్రయ ధరల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇన్వెస్ట్మెంట్ ఉత్పత్తిగా చూడటం మంచిది. గతపది రోజుల గణాంకాలు స్పష్టమైన పెరుగుదల చూపుతున్నాయి. . నిపుణుల అంచనా ప్రకారం అంతర్జాతీయ బంగారం 4,500 స్థాయిని దాటి 4,600 వైపు కదిలే అవకాశం ఉందని అంచనా ఉంది.

# జనగణనలో కులగణన విధానం సరిగా లేదు

**ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు**

**ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ**

**న్యూఢిల్లీ,ఆగస్టు 25 :** జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్ట్లు

**మాదక ద్రవ్యాలు వినియోగంచకుండా ఆంక్షలు**

**కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**

**న్యూఢిల్లీ :** ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులునిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. పైలట్లు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అరికట్టేందుకు, భవిష్యత్తులో కఠినమైన నిబంధనలు తెచ్చేందుకు డీజీసీఏ ప్రస్తుతం విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-ఢిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్లాండ్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్- కమాండ్కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం పైలట్ నెట్వర్క్లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్గా పరీక్ష నిర్వహిం చాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. విమాన ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. విమాన సంస్థల ఆపరేషనల్ ప్రభావం కూడా దెబ్బతిన కుండా ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటిస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

**ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య**

**నెలరోజులుగా సత్రంలోనే ఉండడంపై అనుమానాలు**

**నంద్యాల :** శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వ్డెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

మానేరు
జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
బుధవారం 26 ఆగస్టు 2026


# లంక పోరాడినా భారత్‌దే ఆధిపత్యం

**ముగిసిన మూడో రోజు ఆట..**

**భారత్‌తో రెండో టెస్టులో శ్రీలంక ప్రతిఘటన**

**అజేయంగా 84 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేస్తున్న సోనాల్ దినూశ**

**మూడో రోజు ఆట ముగిసేసరికి శ్రీలంక స్కోరు 265/8**

**ప్రస్తుతం 238 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియా**


**వర్షం, వెలుతురులేమి కారణంగా ముందుగానే ముగిసిన ఆట**




భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో శ్రీలంక గట్టిగా పోరాడుతున్నప్పటికీ, టీమిండియా పట్టు బిగించింది. కొలంబోలోని సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 8 వికెట్ల నష్టానికి 265 పరుగులు చేసింది. వర్షం, వెలుతురులేమి కారణంగా ఆటను ముందుగానే నిలిపివేశారు. ప్రస్తుతం భారత్ ఇంకా 238 పరుగుల భారీ ఆధిక్యంలో ఉండి మ్యాచ్‌పై పూర్తి నియంత్రణతో ఉంది. మూడో రోజు ఆటలో శ్రీలంక బ్యాటర్ సోనాల్ దినూశ అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ 135 బంతుల్లో 84 పరుగులతో అజేయంగా నిలిచాడు. భారత స్పిన్నర్లపై స్వీప్ షాట్లను సమర్థంగా ఆడుతూ ఒంటరి పోరాటం చేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను ఒక అరుదైన ఘనత సాధించాడు. భారత్‌పై తన తొలి మూడు టెస్ట్ ఇన్నింగ్స్‌లలో వరుసగా మూడు 50ం స్కోర్లు సాధించిన రెండో శ్రీలంక బ్యాటర్‌గా (దులీప్ మెండిస్ తర్వాత) రికార్డు సృష్టించాడు. అతనికి కేశర నువంత (18) నుంచి కొంత సహకారం లభించింది. అయితే, వీరి భాగస్వామ్యాన్ని భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ విడదీశాడు. సుతార్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించిన నువంత, మిడ్-ఆఫ్‌లో సారాంశ్ జైన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, మానవ్ సుతార్ అద్భుతంగా రాణించి చెరో మూడు వికెట్లు పడగొట్టగా, రవీంద్ర జడేజా ఒక వికెట్ తీశాడు. మూడో రోజు చివరి సెషన్‌లో రెండో కొత్త బంతి అందుబాటులోకి రావడంతో శ్రీలంక ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించాలని భారత్ భావించింది. కానీ, వెలుతురు తగ్గడంతో స్పిన్నర్లతోనే బౌలింగ్ కొనసాగించాల్సి వచ్చింది. సాయంత్రం 5 గంటల సమయంలో వర్షం ప్రారంభమవడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. ఆ తర్వాత వాతావరణం అనుకూలించకపోవడంతో 5:15 గంటలకు మూడో రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు. ఆట ముగిసే సమయానికి దినూశ 84 పరుగులతో, లహిరు కుమార 8 పరుగులతో క్రీజులో ఉన్నారు. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోరు (503/9 డిక్లేర్డ్)కు ఇంకా 238 పరుగులు వెనుకబడి ఉంది. కేవలం రెండు వికెట్లు మాత్రమే చేతిలో ఉన్నందున, నాలుగో రోజు శ్రీలంక ఇన్నింగ్స్‌ను త్వరగా ముగించి, మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించాలని టీమిండియా భావిస్తోంది.

# బౌలర్‌గానూ వైభవ్ సూర్యవంశీ అదుర్స్..

## ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు




వైభవ్ సూర్యవంశీ అంటే బ్యాట్‌తో విధ్వంసమే గుర్తుకొస్తుంది. కానీ, ఈసారి బంతితోనూ అదరగొట్టాడు. నాలుగు బంతుల వ్యవధిలోనే రెండు వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. దులీప్ ట్రోఫీ అరంగేట్రంలో బంతితో మాత్రం తనలోని కొత్త టాలెంట్‌ను బయటపెట్టాడు. నార్త్ ఈస్ట్ జోన్‌తో జరుగుతున్న క్వార్టర్ ఫైనల్‌లో ఈస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 467 పరుగులు చేసింది. సుదీప్ కుమార్ ఘరామి 146, షాబాజ్ అహ్మద్ 167 పరుగులతో రాణించారు. అనంతరం నార్త్ ఈస్ట్ జోన్‌ను తొలి ఇన్నింగ్స్‌లో 111 పరుగులకే కట్టడి చేసిన ఈస్ట్ జోన్ ఫాలోఆన్ విధించింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ నార్త్ ఈస్ట్ జోన్ బ్యాటర్లు తడబడ్డారు. 90 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. వైభవ్ సూర్యవంశీ తన ఎడమచేతి స్పిన్‌తో ఒకే ఓవర్లో రెండు వికెట్లు పడగొట్టాడు. జట్టు తరఫున అత్యధికంగా 25 పరుగులు చేసిన కిషన్ లింగ్డో, 4 పరుగులు చేసిన ఇమ్లివాటి లెమ్టూర్‌ను వైభవ్ పెవిలియన్‌కు పంపాడు. ఆ రెండు వికెట్లు కూడా అతడికి క్యాచ్‌ల రూపంలో దక్కడం విశేషం. దీంతో వైభవ్‌కు ఒకే ఓవర్లో 'డబుల్ డిలైట్' దక్కిందని బీసీసీఐ సోషల్ మీడియాలో ప్రశంసించింది. మరోవైపు వైభవ్ జెర్సీ నంబర్‌పైనా ఆసక్తికర చర్చ సాగింది. అతడి జెర్సీ నంబర్‌లో కొంత భాగాన్ని టేప్‌తో కప్పి ఉంచారు. దీంతో కేవలం '3' మాత్రమే కనిపించింది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున కూడా వైభవ్ '3' నంబర్ జెర్సీ ధరిస్తాడు. జెర్సీపై ముద్రణలో లోపం వల్లే మిగిలిన సంఖ్యను టేప్‌తో కప్పి ఉండొచ్చని భావిస్తున్నారు.

# శ్రీలంక స్టార్ బౌలర్‌ను మందలించిన ఐసీసీ..

## ఒక డీమెరిట్ పాయింట్



భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య తన ప్రవర్తనతో వివాదంలో చిక్కుకున్నాడు. ఔటైన తర్వాత ఆగ్రహంతో ప్రవర్తించినందుకు అతడిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చర్యలు తీసుకుంది. అతడిని అధికారికంగా మందలించడంతో పాటు, ఒక డీమెరిట్ పాయింట్‌ను ఖాతాలో చేర్చింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2ను జయసూర్య ఉల్లంఘించినట్లు ఐసీసీ నిర్ధారించింది. అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా క్రికెట్ పరికరాలను, మైదానంలోని వస్తువులను దుర్వినియోగం చేయడం ఈ నిబంధన కిందకు వస్తుంది. సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట ముగిసే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. నైట్‌వాచ్‌మన్‌గా బ్యాటింగ్‌కు వచ్చిన జయసూర్య, భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. అంపైర్ నిర్ణయంపై తీవ్ర నిరాశకు గురైన అతను, పెవిలియన్‌కు వెళుతూ బౌండరీ లైన్ వద్ద ఉన్న వెడ్జెస్‌ను బ్యాట్‌తో కొట్టాడు. డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లాక గ్లోవ్స్‌ను కూడా కోపంగా విసిరేశాడు. భారత్ 503/9 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసిన తర్వాత, రెండో రోజు చివరి మూడు ఓవర్లలోనే శ్రీలంక రెండు వికెట్లు కోల్పోయి 8/2తో కష్టాల్లో పడింది. ఈ ఒత్తిడి కూడా అతని ప్రవర్తనకు కారణంగా భావిస్తున్నారు. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ ప్రతిపాదించిన శిక్షను జయసూర్య అంగీకరించడంతో, అధికారిక విచారణ అవసరం రాలేదు. కాగా, ఈ మ్యాచ్‌లో ఐసీసీ చర్యలకు గురైన ఏకైక ఆటగాడు జయసూర్య మాత్రమే కాదు. భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్, శ్రీలంక పేసర్ అసిత్ ఫెర్నాండో మధ్య జరిగిన ఘర్షణపై కూడా ఐసీసీ కఠినంగా వ్యవహరించింది. ఇద్దరి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు, చెరో డీమెరిట్ పాయింట్‌ను కేటాయించింది. మ్యాచ్ 17వ ఓవర్‌లో ఫెర్నాండో బౌలింగ్‌లో జైస్వాల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. పెవిలియన్‌కు వెళుతున్న జైస్వాల్‌ను ఉద్దేశించి ఫెర్నాండో ఏదో అనడంతో, అతను వెనక్కి తిరిగి వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఇద్దరూ ఒకరినొకరు నెట్టుకుంటూ తలలతో ఢీకొట్టుకున్నారు. ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.12 ప్రకారం "సహచర ఆటగాళ్లు లేదా ఇతర వ్యక్తులతో అనుచితంగా భౌతికంగా ప్రవర్తించడం" కింద వీరిపై చర్యలు తీసుకున్నారు. జయసూర్య మాదిరిగానే వీరిద్దరూ కూడా తమ తప్పును అంగీకరించడంతో విచారణ జరగలేదు. గత 24 నెలల్లో వీరిద్దరి ఖాతాలో ఎలాంటి డీమెరిట్ పాయింట్లు లేవని ఐసీసీ పేర్కొంది.

# సెహ్వాగ్ కొడుకు బ్యాట్‌లోనూ అదే జోరు..

# డీపీఎల్‌లో ఆర్యవీర్ అదుర్స్

మైదానంలో వీరేంద్ర సెహ్వాగ్ బ్యాట్ నుంచి వచ్చే షాట్లకు ప్రత్యేక గుర్తింపు ఉండేది. ఇప్పుడు అదే తరహా షాట్లు అతడి కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ బ్యాట్ నుంచి కనిపించడంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. 'ఢిల్లీ ప్రీమియర్ లీగ్' (డీపీఎల్)లో వెస్ట్ ఢిల్లీ లయన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్యవీర్.. తండ్రి తరహా బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆర్యవీర్ ఆడిన కొన్ని షాట్లను డీపీఎల్ నిర్వాహకులు సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముఖ్యంగా స్ట్రెయిర్ డ్రైవ్, కవర్ డ్రైవ్‌లో వీరేంద్ర సెహ్వాగ్ శైలిని తలపించాడు. తండ్రి, కొడుకు షాట్లను పోల్చుతూ రూపొందించిన వీడియో ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.

## తండ్రి దారిలోనే..

భారత క్రికెట్‌లో సెహ్వాగ్ దూకుడైన బ్యాటింగ్‌కు పెట్టింది పేరు. మూడు ఫార్మాట్లలో కలిపి 17,253 పరుగులు చేసిన ఆయన.. 38 అంతర్జాతీయ



శతకాలు సాధించారు. ఇప్పుడు ఆయన కుమారుడు కూడా అదే తరహా షాట్లతో క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి పెంచుతున్నాడు.


## వెస్ట్ ఢిల్లీకి ఓటమి

డీపీఎల్‌లో సెంట్రల్ ఢిల్లీ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ 21 పరుగుల తేడాతో ఓడింది. తొలుత బ్యాటింగ్ చేసిన సెంట్రల్ ఢిల్లీ 20 ఓవర్లలో 232/8 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో వెస్ట్ ఢిల్లీ 211/8కే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో ఆర్యవీర్ త్వరగానే ఔటయ్యాడు. క్రిష్ యాదవ్ 46, అంకిత్ కుమార్ 61 పరుగులతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయారు.

# ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం

## కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ

మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.






# దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947

## పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు. 'బట్వారా' సినిమా విషయంలో తాను గర్వం పడుతుంటానని, బాక్సాఫీస్ ఫలితాలు సినిమా క్వాలిటీని ప్రతిఫలించవని ఆయన తెలిపారు. తన తండ్రి కెరీర్ లో హృషికేశ్ ముఖర్జీ తీసిన 'సత్యకామ్' ఉత్తమ చిత్రంగా తాను భావిస్తానని, కాని ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ పరాజయాన్ని చవిచూసిందని సన్నీ డియోల్ చెప్పారు. అయితే 'బట్వారా' నష్టాలు రాబోయే రోజుల్లో భర్తీ అవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.





# నేడు విడుదలవుతున్న టాక్సిక్

## టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్–మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.

# 'సంస్కృతి గుండెల్లో ఉంటుంది.. దుస్తుల్లో కాదు'

రక్షాబంధన్ ప్రకటనలో ధరించిన దుస్తులపై వస్తున్న విమర్శలకు నటి కృతి సనన్ ఘాటుగా స్పందించింది. పండగల అసలు స్ఫూర్తి మనం ధరించే దుస్తుల్లో కాకుండా.. సంప్రదాయాలపై మనకున్న భావనల్లో ఉంటుందని స్పష్టం చేసింది. మహిళలు ఏం ధరించాలనే విషయంపై సమాజం ఎప్పటివరకు ఆంక్షలు విధిస్తుందని ప్రశ్నించింది. ఇటీవల ఆభరణాల సంస్థ +Xవాా రూపొందించిన రక్షాబంధన్ ప్రకటనలో కృతి ఆఫ్‌వైట్ దుస్తుల్లో కనిపించింది. బ్రాలెట్ స్టైల్ బ్లౌజ్, కేప్, డ్రేప్డ్ స్కర్ట్‌తో ఆమె కనిపించిన తీరు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. భారతీయ సంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులు సరైనవి కాదంటూ పలువురు నెటిజన్లు విమర్శలు చేసింది. దీనిపై కృతి ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందిస్తూ.. రక్షాబంధన్ అంటే రక్షణకు సంబంధించిన బంధమని పేర్కొంది. తాను, తన సోదరి ఒకరికొకరు రాఖీ కట్టుకుంటామని తెలిపింది. అన్న రక్షించినంతగానే తాము ఒకరినొకరు రక్షించుకోగలమని నమ్ముతామని చెప్పింది. తమ ఆరోగ్యం, సంతోషం, దీర్ఘాయుష్షు కోసం ప్రార్థించుకుంటామని వెల్లడించింది. తమ పెంపుడు కుక్కలు కూడా కుటుంబ సభ్యులేనని.. ఆ ప్రార్థనలో వాటికీ చోటు ఉంటుందని పేర్కొంది. మహిళలు ధరించే దుస్తులను బట్టి వారి సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవాన్ని అంచనా వేయడం సరికాదని కృతి పేర్కొంది. కాలంతో పాటు సంప్రదాయ దుస్తుల ఫ్యాషన్‌లో మార్పులు వచ్చాయని తెలిపింది. అయినా మహిళల సంస్కృతిని వారి దుస్తుల ఆధారంగా ఎందుకు కొలుస్తున్నారని ప్రశ్నించింది. 'సంస్కృతి, సంప్రదాయాలు మహిళ హృదయంలో ఉంటాయి.. ఆమె దుస్తుల నెక్‌లైన్‌లో కాదు' అంటూ విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చింది. మరోవైపు కృతి దుస్తులపై నటి, ఎంపీ కంగనా రనౌత్ కూడా స్పందించింది. మహిళలకు తమకు నచ్చిన దుస్తులు ధరించే స్వేచ్ఛ ఉన్నప్పటికీ.. కొన్ని పరిమితులు పాటించాలని సూచించింది.

# తరచూ చేతులు వణుకుతున్నాయా.. అయితే మీకు ఈ సమస్య ఉన్నట్లే.. అదేమిటంటే..

చేతిలో వస్తువులు పట్టుకున్నప్పుడు లేదా ఏదైనా పని చేస్తున్నప్పుడు చేతులు అదుపు తప్పినట్లు వణుకుతున్నాయా? ఫోన్‌లో టైప్ చేయడం, కాఫీ కప్పును పట్టుకోవడం, రాయడం వంటి సాధారణ పనులు కూడా ఇబ్బందిగా మారుతున్నాయా? దీనిని చాలామంది ఒత్తిడి, ఆందోళన లేదా వయసు పెరగడం వల్ల వచ్చే సహజ సమస్యగా భావిస్తుంటారు. కానీ తరచూ ఇలా జరుగుతుంటే అది ఎసెన్షియల్ ట్రెమర్ అనే నాడీ సంబంధిత పరిస్థితికి సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయి. ఎసెన్షియల్ ట్రెమర్ అంటే శరీరంలోని ఒక భాగం అనియంత్రితంగా, లయబద్ధంగా వణికే నాడీ సంబంధిత సమస్య. ఇది తల, శరీరం, గొంతు వంటి భాగాలను కూడా ప్రభావితం చేయగలిగినప్పటికీ, ఎక్కువగా చేతులు, ముంజేతుల్లో కనిపిస్తుంది. పార్కిన్సన్స్ వ్యాధితో పోలిస్తే ఇది ఎక్కువగా కనిపించే పరిస్థితి అయినప్పటికీ, దీని గురించి చాలామందికి అవగాహన లేదు.



### వణుకు ఎప్పుడు వస్తుంది..

ఎసెన్షియల్ ట్రెమర్‌ను గుర్తించడంలో ముఖ్యమైన అంశం వణుకు ఎప్పుడు వస్తుందనేదే. పార్కిన్సన్స్ వ్యాధిలో సాధారణంగా చేతులు విశ్రాంతిలో ఉన్నప్పుడు వణుకుతాయి. అయితే ఎసెన్షియల్ ట్రెమర్‌లో చేతులతో పని చేస్తున్నప్పుడు వణుకు ఎక్కువగా కనిపిస్తుంది. ఉదాహరణకు నీళ్ల గ్లాసు అందుకోవడం, టైప్ చేయడం, షూలేస్ కట్టుకోవడం వంటి పనులు చేస్తున్నప్పుడు చేతులు వణకుతాయి. ఇది మొదట ఒక చేతిలో ప్రారంభమైనప్పటికీ, క్రమంగా రెండు చేతులనూ ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. సాధారణంగా ఎసెన్షియల్ ట్రెమర్ వేళ్లలో స్వల్ప వణుకుతో మొదలై, సంవత్సరాల వ్యవధిలో నెమ్మదిగా పెరుగుతుంది. ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు చేతులు స్వల్పంగా వణకడం, అప్పుడప్పుడు తల అనియంత్రితంగా ఊగడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. శరీర పరిస్థితులు, జీవనశైలి కూడా ఈ వణుకును మరింత పెంచుతాయి.

### ఎప్పుడు కనిపిస్తుంది..

ఒత్తిడి, ఆందోళన, అలసట, నిద్రలేమి, కెఫీన్ లేదా ఇతర ఉద్దీపక పదార్థాల వినియోగం, తీవ్రమైన వేడి లేదా చలి వంటివి ఎసెన్షియల్ ట్రెమర్‌ను ఎక్కువగా కనిపించేలా చేస్తాయి. ఎసెన్షియల్ ట్రెమర్‌కు అసలు కారణం ఏంటన్నది ఇప్పటికీ పూర్తిగా స్పష్టంగా తెలియదు. అయితే మెదడులోని కదలికలను సమన్వయం చేసే సెరెబెల్లమ్ ప్రాంతంలోని నాడీ సంకేతాల్లో ఏర్పడే అంతరాయం దీనికి కారణమై ఉంటుందని భావిస్తున్నారు. ఈ నాడీ మార్గాల్లో విద్యుత్ సంకేతాలు సక్రమంగా పనిచేయకపోతే పునరావృతమయ్యే లయబద్ధమైన వణుకు ఏర్పడుతుంది. ఈ సమస్యలో జన్యుపరమైన ప్రభావం కూడా ముఖ్యమైనదిగా చెబుతున్నారు. సుమారు సగం కేసులు కుటుంబాల్లో కనిపిస్తాయి. అందుకే దీనిని ఫ్యామిలియల్ ట్రెమర్ అని కూడా పిలుస్తారు. తల్లిదండ్రుల్లో ఒకరికి దీనికి సంబంధించిన జన్యు ప్రభావం ఉంటే, పిల్లలకు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఒకే కుటుంబంలో ఉన్నవారిలో కూడా ఈ సమస్య మొదలయ్యే వయసు, లక్షణాల తీవ్రత వేర్వేరుగా ఉంటాయి.

### ప్రత్యేక పరీక్షలు ఉండవు..

ఎసెన్షియల్ ట్రెమర్‌ను నిర్ధారించేందుకు ప్రత్యేకమైన రక్త పరీక్ష లేదా మెదడు స్కాన్ ఉండదు. వైద్యులు వ్యక్తి కదలికలను పరిశీలించడం, కుటుంబ ఆరోగ్య చరిత్రను తెలుసుకోవడం, అవసరమైన సాధారణ పరీక్షలు నిర్వహించడం ద్వారా ఇతర కారణాలను తొలగిస్తారు. థైరాయిడ్ సమస్యలు లేదా కొన్ని మందుల దుష్ప్రభావాల వల్ల వణుకు వస్తుందా అనే విషయాన్ని కూడా పరిశీలిస్తారు. తేలికపాటి ఎసెన్షియల్ ట్రెమర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తీవ్రమైన వైద్య చికిత్స అవసరం ఉండదు. పరిస్థితిని బట్టి జీవనశైలిలో కొన్ని మార్పులు చేయడం, అవసరమైతే మందులు ఉపయోగించడం ద్వారా వణుకును నియంత్రించవచ్చు. బీటా-బ్లాకర్స్ వంటి మందులు వణుకు తీవ్రతను తగ్గించడంలో సహాయపడతాయి. అయితే ఇవి సమస్యను పూర్తిగా నయం చేయవు.

### ఆధునిక చికిత్సా విధానాలు..

మందులతో కూడా వణుకు అదుపులోకి రాని తీవ్రమైన సందర్భాల్లో ఆధునిక చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. బొటులినమ్ టాక్సిన్ ఇంజెక్షన్లు, డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (ఐడీూ), ఫోకస్డ్ అల్ట్రాసౌండ్ వంటి చికిత్సలను పరిస్థితిని బట్టి వైద్యులు సూచిస్తారు. ఫోకస్డ్ అల్ట్రాసౌండ్‌లో మెదడులో వణుకుకు కారణమయ్యే నిర్దిష్ట ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని ధ్వని తరంగాలను ఉపయోగిస్తారు. ఎసెన్షియల్ ట్రెమర్ ప్రాణాంతకమైన పరిస్థితి కాదు. సరైన సమయంలో సమస్యను గుర్తించి, అవసరమైన చికిత్స తీసుకోవడంతో పాటు రోజువారీ పనుల్లో తగిన మార్పులు చేసుకుంటే చాలామంది సాధారణ జీవనాన్ని కొనసాగిస్తారు. చేతుల్లో తరచూ లేదా నిరంతరం వణుకు కనిపిస్తుంటే, దానిని కేవలం నరాల బలహీనతగా లేదా ఆందోళనగా భావించకుండా వైద్యుడిని సంప్రదించి కారణాన్ని తెలుసుకోవడం మంచిది.

# ఎలాంటి ఆహారం పెట్టాలి..



కొందరు తల్లిదండ్రులు.. తమ ఆహారపు అలవాట్లను పిల్లలపైనా రుద్దుతారు. శాకాహారులైతే.. మాంసా హారాన్ని పూర్తిగా పక్కన పెట్టేస్తారు. ఇక వీగన్లు.. పాలు, పెరుగు లాంటివి కూడా పిల్లలకు అందివ్వరు. ఇలాంటి సందర్భాల్లో పిల్లలకు తగినంత ప్రొటీన్, ఐరన్, క్యాల్షియం, విటమిన్లు, అవసరమైన కొవ్వులు అందుతున్నాయా? లేదా? అనేది కూడా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు ఎలాంటి డైట్ పాటిస్తున్నా.. పిల్లల పోషకాహార అవసరాల్లో లోటుపాట్లు రానివ్వొద్దని అంటున్నారు. శాకాహారం: పాలు, పెరుగు, పనీర్, పప్పుధాన్యాలు, గింజలు, విత్తనాలు, తృణధాన్యాలతో.. వారి ఆహారం సమతుల్యంగానే ఉంటుంది. అయితే, కేవలం రొట్టెలు, అన్నం, బంగాళాదుంపలు, ప్యాక్ చేసిన స్నాక్స్‌పైనే ఆధారపడితే.. వారిలో, కొన్ని పోషకాలు లోపించవచ్చు. ఇలాంటి వారు ఐరన్, విటమిన్ బి12, విటమిన్ డి, జింక్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వీగన్: ఈ విధానంలో పిల్లల పెరుగుదల సాధ్యమే! అయితే, తీవ్రమైన పోషకాహార లోపం ఎదురయ్యే అవకాశం ఎక్కువ. వీరు విటమిన్ బి12, క్యాల్షియం, అయోడిన్, జింక్, విటమిన్ డి, ఒమేగా-3 వంటి పోషకాలు తగినంత అందేలా.. పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలి. అదనపు విటమిన్లు, ఖనిజాలు కలిగిన రోజువారీ ఆహారాలతోపాటు పీడియాట్రీషియన్ పర్యవేక్షణలో

### సప్లిమెంట్లు తప్పనిసరిగా వాడాలి.


మాంసాహారం: గుడ్లు, పాలు, చేపలు, మాంసం ద్వారా.. వీరికి ప్రొటీన్, ఐరన్, బి12, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ లాంటివి సులభంగా అందుతాయి. అయితే ఈ వెసులుబాటు ఉన్నంత మాత్రాన సంపూర్ణ పోషణ లభించినట్లు కాదు. ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ (నగ్గెట్స్, ఇన్‌స్టంట్ నూడుల్స్, శీతల పానీయాలు) ఎక్కువగా తీసుకుంటే.. అది అసలుకే ఎసరు తెస్తుంది.

### వీటిని పాటించాల్సిందే!

శాకాహారమా? మాంసాహారమా? అనే విభజన కంటే.. రోజూ తినే ఆహారంలో పిల్లలకు అవసరమైన అన్ని పోషకాలు ఉన్నాయో లేదో గమనించండి. ఏ ఆహార శైలి అయినా.. పోషకాలు మెండుగా ఉండే ఆహారానికే ప్రాధాన్యం ఇవ్వాలి. ప్యాక్ చేసిన, ప్రాసెస్ చేసిన పదార్థాలను తగ్గించాలి. కేవలం ఒకసారి బరువు, ఎత్తు చూసి.. వారి ఆరోగ్యంపై పూర్తి అంచనాకు రావొద్దు. పిల్లల చురుకుదనం, శారీరక శక్తి, ఎదుగుదల తీరును క్రమం తప్పకుండా ట్రాక్ చేస్తుండాలి. అవసరమైనప్పుడు ఆహారంలో మార్పులు చేస్తుండాలి.

# గాలితోపాటు రక్తంలో మార్పులు!

వాతావరణంలో ఏటికేడూ కార్బన్ డయాక్సైడ్ పరిమాణం పెరుగుతున్నది. అయితే ఇది రక్తంలోనూ మార్పులకు కారణమవుతున్నదా... అన్న ప్రశ్నను లేవనెత్తుతున్నది తాజా పరిశోధన. ఇందులో భాగంగా, అమెరికా ప్రజల రెండు దశాబ్దాల ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు, రక్తంలోని కొన్ని ముఖ్యమైన పదార్థాల స్థాయుల్లో కాలక్రమేణా మార్పులను గుర్తించారు. ఈ అధ్యయనాన్ని ఆస్ట్రేలియాలోని కిడ్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, కర్టిన్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రేలియన్ నేషనల్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు నిర్వహించారు. అమెరికా జాతీయ ఆరోగ్య-పోషకాహార పరీక్షల సమాచారాన్ని ఉపయోగించి, 1999 నుంచి 2020 వరకు ప్రతి రెండేండ్లకు సుమారు 7,000 మందికి రక్త పరీక్షలు నిర్వహించి సమాచారాన్ని విశ్లేషించారు. ఈ ఫలితాల్లో రక్తంలో బైకార్బొనేట్ స్థాయి పెరిగినట్టుగా గుర్తించారు. 1999తో పోలిస్తే 2019-20 నాటికి దాని సగటు స్థాయి సుమారు ఏడు శాతం పెరిగిందట. అదే సమయంలో రక్తంలోని క్యాల్షియం దాదాపు రెండు శాతం, ఫాస్ఫరస్ సుమారు ఏడు శాతం తగ్గినట్లు పరిశోధకులు లెక్కగట్టారు. ఈ మార్పులు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ పెరుగుదలతో సమాంతరంగా సాగినట్లు విశ్లేషణలో తేలింది.



శరీరం రక్తంలోని ఆమ్ల-క్షార సమతుల్యతను చాలా జాగ్రత్తగా నియంత్రిస్తుంది. కార్బన్ డయాక్సైడ్ పెరిగినప్పుడు దాన్ని సమతుల్యం చేయడంలో బైకార్బొనేట్ కీలక పాత్ర పోషిస్తుంది. పరిశోధకుల అంచనా ప్రకారం ప్రస్తుత ధోరణి ఇలాగే కొనసాగితే, రక్తంలోని బైకార్బొనేట్ స్థాయి కొన్ని దశాబ్దాల్లో ఆరోగ్యకరమైన వ్యక్తికి ఉండవలసిన దానిలో గరిష్ఠ పరిమితికి చేరువయ్యే అవకాశం ఉంది. అలాగే క్యాల్షియం, ఫాస్ఫరస్‌లు అతి తక్కువ స్థాయికి పడిపోయే ప్రమాదం కనిపిస్తున్నదట. కాబట్టి వాతావరణ మార్పు ప్రభావం ఉష్ణోగ్రతల్లోనే కాదు... శరీరంలోనూ ప్రతిబింబించే అవకాశం ఉందా? అన్న కొత్త ప్రశ్నను ఈ పరిశోధన మన ముందు ఉంచుతున్నది.

# మంచిచేసే ఇంటి కషాయం

ఆధునిక జీవనశైలి, మారిన ఆహారపు అలవాట్ల వల్ల చాలామంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో యూరిక్ యాసిడ్ సమస్య ఒకటి. ఇది మితిమీరితే కీళ్ల నొప్పులు, వాపులు రావడమే కాకుండా భవిష్యత్తులో గౌట్ వ్యాధికి దారితీసే ప్రమాదముంది. మరి ఈ సమస్య నుంచి ఉపశమనం పొందేందుకు ఇంగ్లిష్ మందుల కంటే మన వంటింట్లోని సహజ మూలికలే అద్భుతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా ప్రతిరోజూ మన కూరల్లో వాడే కొత్తిమీర యూరిక్ యాసిడ్ స్థాయులను తగ్గించడంలో ఒక సంజీవనిలా తోడ్పడుతుంది. దీనితో తయారుచేసే కషాయం యూరిక్ యాసిడ్‌ను ఎలా నివారిస్తుందో తెలుసుకుందాం.. ప్యూరిన్లు ఎకువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకున్నప్పుడు రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయులు వేగంగా పెరిగి కీళ్లలో స్ఫటికాల రూపంలో చేరి తీవ్రమైన నొప్పులు, వాపులు, గౌట్ సమస్యకు దారితీస్తాయి. అలాంటి సమయంలో కొత్తిమీర లేదా ధనియాల కషాయం యూరిక్ యాసిడ్ స్థాయులను తగ్గించడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. కొత్తిమీరలో ఉండే డైయూరిటిక్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు, విటమిన్ సి, కె, ఫ్లేవనాయిడ్లు శరీరంలోని టాక్సిన్లను సమర్థంగా తొలగించి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. కొత్తిమీర కషాయం ఒక



సహజమైన డయూరిటిక్ ఏజెంట్‌గా పనిచేసి మూత్రవిసర్జన ప్రమాణాన్ని పెంచుతుంది. తద్వారా రక్తంలో పేరుకుపోయిన అధిక యూరిక్ యాసిడ్ మూత్రం ద్వారా సులభంగా బయటికి పోతుంది. ఇది మూత్రపిండాలపై పడే భారాన్ని తగ్గించి వడపోత సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. అంతే కాకుండా కీళ్లలో కలిగే మంట, వాపులను తగ్గించడంలో ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీలక పాత్ర పోషిస్తాయి. కషాయం తయారు చేయడానికి.. తాజా కొత్తిమీర లేదా ఒక స్పూన్ ధనియాలు శుభ్రంగా కడిగి ఒక గ్లాస్ నీటిలో వేసి బాగా మరిగించాలి. మరిగిన నీటిని వడకట్టి గోరువెచ్చగా తీసుకోవాలి. ఈ కషాయాన్ని ప్రతిరోజూ ఉదయం పరగడుపున తాగడం వల్ల శరీరానికి గరిష్ట ప్రయోజనాలు చేకూరుతాయి. ఇలా వారానికి 4 నుంచి 5 రోజులు చేయడం వల్ల శరీరంలోని యూరిక్ యాసిడ్ తగ్గుముఖం పడుతుంది. అంతేకాకుండా జీర్ణక్రియ మెరుగవుతుంది. కడుపులో గ్యాస్, ఉబ్బరం సమస్యలను తగ్గిస్తుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. డయాబెటిస్ బాధితుల్లో రక్తంలో చకెర స్థాయులను నియంత్రించడంలో కొత్తిమీరలోని ప్రత్యేక మూలకాలు ఉపయోగపడతాయి. అలాగే చర్మ సమస్యలు ఉన్నవారికి రక్తాన్ని శుభ్రపరిచి సహజమైన కాంతిని, ఆరోగ్యాన్ని అందిస్తుంది. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపి రోగనిరోధకశక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. అయితే ఈ కషాయం మంచి హెర్బల్ రెమిడీగా పనిచేసినప్పటికీ ఇది పూర్తిస్థాయి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. బీపీ, షుగర్ మందులు వాడుతున్న వాళ్లు వైద్యుడి సలహా తర్వాతే దీనిని తీసుకోవాలి.

# రీ-సర్వే పనులు గడువులోగా పూర్తి చేయాలి



సిద్దిపేట, ఆగస్టు 25 (జనతా న్యూస్): జిల్లాలో చేపడుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సర్వే-ల్యాండ్ అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామంలో గతంలో వరి కొనుగోలు నిర్వహించిన ప్రాంతంలో జరుగుతున్న ప్రభుత్వ భూముల రీ-సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీ-సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి లైసెన్స్డ్ రీ-సర్వేయర్‌కు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగాన్ని కూడా పాటించాలని, రీ-సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ క్రమం తప్పకుండా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇప్పటికే ఉన్న భూ రికార్డులు, సరిహద్దులు, విస్తీర్ణాన్ని ఆధునిక సర్వే పద్ధతులతో పునఃపరిశీలించి రికార్డులతో సరిపోల్చేలా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట సర్వే ల్యాండ్ ఏడీ సుదర్శన్, మండల సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

కరీంనగర్, ఆగస్టు 25 (జనతా న్యూస్): ఈనెల 30న నిర్వహించనున్న నీట్ పీజీ పరీక్షను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కరీంనగర్‌లో ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1,505 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ముందుగానే కల్పించాలని సూచించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది, వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు కేంద్రాలను ముందుగానే పరిశీలించి పారిశుధ్యం, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ ఆవరణలో పచ్చదనం.. మెగా ప్లాంటేషన్



బెజ్జంకి టౌన్, ఆగస్టు 25 (జనతా న్యూస్): శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి గ్రామ సర్పంచ్ పెద్దన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ ప్రజలు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధూమాల మహేష్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, వార్డు సభ్యులు ఎల్.ఏ. సతీష్, మహేష్, రమేష్, వెంకటేష్, శివ, నాయకులు లింగాల సురేష్, బొనగం లక్ష్మీనారాయణ, ఐలేని నరసింహారెడ్డి, వంగల నరేష్, దొంతరవేణి శ్రీనివాస్, దొంతరవేణి కనకవ్వ, అనిత, సిస్టర్ ఆశలు, సౌమ్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గూడెం గ్రామంలో వనమహోత్సవం



బెజ్జంకి టౌన్, ఆగస్టు 25 (జనతా న్యూస్): బెజ్జంకి మండలం గూడెం గ్రామంలో వనమహోత్సవం సందర్భంగా గూడెం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం సర్పంచ్ గూడలి శ్రీకాంత్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాటిని సంరక్షించి పెంచడం ద్వారా భవిష్యత్ తరాలకు అందించే గొప్ప బహుమతి అవుతుందని పేర్కొన్నారు. హరిత గూడెం.. ఆరోగ్య గూడెంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరుశురాములు, వార్డు సభ్యులు నూనె రాములు, శ్రీనాథ్‌రెడ్డి, బోనాల రమేష్, బోనాల లక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం రేవతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ సరోజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోటి కుటుంబాలకు సౌర విద్యుత్తే లక్ష్యం



కరీంనగర్, ఆగస్టు 25 (జనతా న్యూస్): దేశంలోని కోటి కుటుంబాలకు సౌర విద్యుత్తు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను అమలు చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పేదలపై విద్యుత్ భారాన్ని తగ్గించడంతో పాటు కర్బన ఉద్గారాలు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. జైవిక్ కంపెనీ భాగస్వామ్యంలో తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేసేందుకు మారుతి ఏజెన్సీస్ ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. మారుతి ఏజెన్సీస్ నిర్వాహకుడు తిప్పారపు ఆంజనేయులు, సంస్థ ప్రతినిధులు దేవోజు వెంకటరమణాచారి, తిప్పారపు రవివర్మతో కలిసి మంగళవారం సూర్యఘర్ యోజనకు సంబంధించిన పోస్టర్లను బండి సంజయ్ ఆవిష్కరించారు. 2027 మార్చి నాటికి కోటి కుటుంబాలకు సౌర విద్యుత్తు అందించేందుకు కేంద్రం పనిచేస్తోందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద రూఫ్‌టాప్ సోలార్ పథకంగా సూర్యఘర్ యోజనను ఆయన అభివర్ణించారు. పథకం కింద ఒక కిలోవాట్‌కు రూ. 30 వేలు, రెండు కిలోవాట్లకు రూ. 60 వేలు, మూడు కిలోవాట్లకు రూ. 78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. గృహ అవసరాలకు విద్యుత్తును వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్తును డిస్కంలకు విక్రయించి ఆదాయం పొందవచ్చని తెలిపారు. పథకంపై విస్తృత ప్రచారం కల్పించాలని మారుతి ఏజెన్సీస్ నిర్వాహకులను కోరారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




కరీంనగర్, ఆగస్టు 25 (జనతా న్యూస్): మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నార్కోటిక్స్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై అవగాహన శిబిరాలు నిర్వహించాలని, హాస్టళ్లలో తరచూ తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రతి శాఖ ప్రత్యేక షెడ్యూల్ రూపొందించుకుని పాలిటెక్నిక్, ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హాస్టళ్లలో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డీడబ్ల్యూఓ సరస్వతి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో వారానికి మూడుసార్లు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డీ-అడిక్షన్ సెంటర్‌ను తరచూ సందర్శిస్తూ అక్కడికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సమావేశంలో పోలీస్, విద్య, వైద్యారోగ్య, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్ల సాధనకు తరలి రండి



తిమ్మాపూర్, జనతా న్యూస్ : ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు ఉద్యోగులంతా తరలిరావాలని జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలోని అమరవీర స్తూపం వద్ద ఉద్యోగస్తులు ప్రభుత్వంపై తమ డిమాండ్ల పైన, ఉద్యోగ సమస్యలపైన తిమ్మాపూర్, గన్నేరువరం టీఎన్జీవోస్ అధ్యక్షులు పోలు కిషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యల డిమాండ్లపై రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు ఈనెల 27 నాడు జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా టిఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. 2004 తర్వాత పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ కొత్త పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టినందుకుగాను సెప్టెంబర్ ఒకటి నాడు పెన్షన్ విద్రోహ దినంగా, సెప్టెంబర్ 10 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగబద్ధంగా ఉద్యోగులకు రావాల్సిన హక్కులనే తాము కోరుతున్నామని ఆయన తెలిపారు. మూడు కార్యక్రమాల విజయవంతానికి అందరూ సహకరించి భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యోగుల కు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, అందుకే ఉద్యోగస్తులు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. పెండింగ్ డీఏలు, పిఆర్సిలు, ఇంక్రిమెంట్లు,పాత పెన్షన్ విధానం, ఉద్యోగస్తులకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉద్యోగ సమస్యలపై ఉద్యమించే ఈ మూడు కార్యక్రమాల పైన

ఉద్యోగస్తులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దని, చేతగానితనంగా భావించవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగుల నిరసనలు, సమ్మెలతో పరిపాలన స్తంభిస్తే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి, లక్ష్మణరావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు ఖాళీచరణ్, తిమ్మాపూర్ యూనిట్ టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు పోలు కిషన్, నాగరాజు, టీజీవో టీఎన్జీవో నాయకులు మామిడి రమేష్, అరవింద రెడ్డి, ఒంటెల ప్రసాద్ రెడ్డి, రాగి శ్రీనివాస్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ఓనం వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 25 (జనతా న్యూస్): కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఓనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని సంప్రదాయ రీతిలో అలంకరించి విద్యార్థులు పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కేరళలో ఓనం పండుగను మహాబలి చక్రవర్తి జ్ఞాపకార్థంగా ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఓనం పంటల పండుగగా కూడా ప్రసిద్ధి చెందిందని, ఇళ్ల ముందు పూలతో పూకలం ఏర్పాటు చేయడం, పడవల పోటీలు నిర్వహించడం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com